# ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మంథని, జి॥ కరీంనగర్.

Accredited with "B" Grade by NAAC

తెలంగాణలోని మంథని డివిజన్‌లో 34 సంవత్సరాలుగా డిగ్రీ విద్యనందించడములో అగ్రగామిగా నిలుస్తూ నిరంతరం గ్రామీణ పేద విద్యార్థుల ఉన్నతికి కృషి చేస్తున్న కళాశాల మన ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మంథని. ఎంతో మంది ప్రభుత్వ, ప్రైవేటు రంగాల ఉద్యోగులను, వ్యాపార, వాణిజ్య, రాజకీయ రంగాలలో నిష్ణాతులను తయారు చేసిన ఘనత ఈ కళాశాలకు ఉంది.

సుమారుగా 5 ఎకరముల ప్రాంగణంలో ప్రామాణికత కల్గిన ప్రయోగశాలలతో 12 తరగతి గదులతో, కంప్యూటర్ ల్యాబ్, రసాయన, వృక్ష జీవ, భౌతిక శాస్త్రాలలో ఆధునిక సాంకేతిక పరికరాలతో కూడిన ప్రయోగశాలలు విజ్ఞాన శాస్త్రాల బోధనకు ఘణనీయమైన సేవలు అందిస్తుంది. BA(HEP), B.Com (Gen.) B.Com. (C.A.), B.Sc.(MPC), B.Sc. (MPCS), B.Sc.(BZC) కోర్సులు కలిగి అనుభవజ్ఞులైన అధ్యాపకుల బోధన, పర్యవేక్షణలో ప్రతి విద్యార్థిపట్ల వ్యక్తిగత శ్రద్ధను అందిస్తున్న కళాశాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంథని.

జవహర్ నాలెడ్జ్ సెంటర్‌ద్వారా విద్యార్థులయందు ప్రతిభను పెంచి మేధో వికాసానికి కృషి సలుపుతు వివిధ జాతీయ, అంతర్జాతీయ కంపనీలలో నేరుగా ఉద్యోగము పొందుటకు, జాబ్ రిక్రూట్‌మెంటులకు సిద్ధం చేసి పంపించబడుతున్నారు. క్రమశిక్షణకు చిరునామాగా పేరున్న NCC కెడెట్లు ఈ కళాశాలలో శిక్షణ పొందుతు, ఆర్మీ, పోలీసు, రైల్వే మరియు ఇతర విభాగాల్లో ఎంపిక అవుతున్నారు. NSS యూనిట్‌తో సమాజ సేవ కార్యక్రమాలలో పాల్గొంటు శీతాకాల శిభిరములను గ్రామాలలో నిర్వహిస్తున్నది. జిల్లా, యూనివర్శిటీ మరియు జాతీయస్థాయి పోటీలలో పాల్గొనేటట్లుగా క్రీడాకారులను ప్రోత్సాహిస్తూ వారి యొక్క ప్రతిభను నలువైపుల చాటుతున్నది. అనేకమైన పుస్తకాలతో మరియు దినపత్రికలతో ప్రత్యేక సదుపాయాలను కళాశాల గ్రంథాలయము అందిస్తున్నది. అనుభవజ్ఞులైన అధ్యాపకుల సేవాభావంతో మీ భవిష్యత్తుకు సహకరించే కెరీర్ అండ్ గైడెన్స్ సెల్, విద్యార్థినుల భద్రత నిమిత్తమై నిర్భయ కమిటి, విమెన్ ఎంపవర్‌మెంట్ సెల్, ఉద్యోగ పోటీ పరీక్షలకు విద్యార్థులను సిద్ధంచేసే JKC సెల్, పూర్వవిద్యార్థుల విజయాల నుండి స్ఫూర్తినందించే పూర్వ విద్యార్థుల

Scanned by CamScanner